క్లుప్తంగా

అమ్మవారికి ప్రత్యేక పూజలు



బాపట్ల అర్బన్: స్థానిక ప్రసన్న దుర్గా భవాని మాత ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధ వారం అమ్మవారికి అభిషేకం, జలాదివాసం, ధాన్యాదివాసం, హోమాలు నిర్వహించారు. దుర్గా మల్లేశ్వరస్వామి శాంతి కల్యాణం వైభవం గా జరిగింది. ఆలయ జ్ఞాన పీఠ భక్త సమాజం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారామస్వామికి అభిషేకం



పిట్టలవానిపాలెం: పిట్టలవానిపాలెం గ్రామం లోని సీతారామచంద్రస్వామి దేవస్థానంలో పట్టాభిషేక మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామికి 108 కల శాలతో అభిషేకం నిర్వహించారు. గురువారం మధ్యాహ్నం 12.45 గంటలకు శ్రీ రామపట్టా భిషేక మహోత్సవం, పుష్పయాగం నిర్వహిం చనున్నట్లు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు బృందావనం శ్రీనివాసాచార్యులు, బృందావనం గోపీచంద్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

కౌలు కార్డుకు నమోదు చేసుకోండి

కొల్లిపర: కౌలు రైతులు గురువారం నుంచి రైతు భరోసా కేంద్రాల్లో కౌలు కార్డుకు నమోదు చేసుకోవాలని తెనాలి ఏడీఏ కె.వెంకటరావు తెలిపారు. బుధవారం ఆయన మండల వ్యవ సాయ కేంద్రంలో రైతులతో మాట్లాడారు. కౌలుకు సాగు చేస్తున్న రైతులు సదరు భూమి పాస్ పుస్తకం, ఆధార్ కార్డును వీఆర్వోకు అం దించి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. గతేడాది కౌలు కార్డు తీసుకున్న రైతు రెన్యువల్ చేసుకోవాలని చెప్పారు.

నేడు వలంటీర్లకు సన్మానం

రేపల్లె రూరల్: రాజుకాల్వ సచివాలయంలో గురు వారం సాయంత్రం 3 గంటలకు ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు మండలంలోని 8 సచివాలయాల పరిధిలో ఉత్తమ సేవలు అం దించి, అవార్డులకు ఎంపికైన వలంటీర్లకు సత్క రించి, నగదు బహుమతులు అందజేయనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గాదె వెంకయ్య బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

ప్యాపర్రు(వేమూరు): అమర్తలూరు మండలం ప్యాపర్రు గ్రామంలోని ఇందిర ప్రియదర్శి ఆనాథాశ్రమంలోని వృద్ధులకు బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. పచ్చ ధనుంజయ ప్రసాద్ జ్ఞాపకార్థం భార్య కస్తూరి ఆర్థిక సాయంతో..వీటిని పంపిణీ చేసినట్లు మాజీ ఎంపీపీ మైనేని రత్న ప్రసాద్ తెలిపారు. కొరటాల లీలా సత్యసాయి, ఆళ్ల అంకమ్మ రావు, కొమ్మినేని నిరంజన్ ప్రసాద్, ధూళిపాళ్ల అంజనేయ చౌదరి పాల్గొన్నారు.

రథ శిల్పికి ఘన సన్మానం

జంపని(వేమూరు): జంపని గ్రామంలోని వీరాం జనేయ స్వామి దేవస్థానానికి దాతల సహకారం తో రూపొందించిన రథం.. శిల్పి ఫణితపు శ్యామ్సుందర్‌ను ఉత్సవ కమిటీ సభ్యులు బుధ వారం ఘనంగా సన్మానించినట్లు అర్చకులు శ్రీని వాసమూర్తి బుధవారం తెలిపారు. పారితోషకం లేకుండా భక్తితో రథాన్ని రూపొందించి, స్వామికి సమర్పించినట్లు చెప్పారు. పెరుమాళ్ల వెంకట సుబ్బయ్య, కలవ వెంకట రాధా మధుసూద న్‌రావు, కమ్మ శ్రీనివాసరరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

రేపల్లె రూరల్: రేపల్లె పట్టణం నుంచి అరవప ల్లి వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా గురు వారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గం టల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయ నున్నట్లు ఆ శాఖ పట్టణ ఏఈ ఏడుకొండలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతులు చేపడుతున్నామని, విని యోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.

30 లోపు ఈకేవైసీ చేయాలి

కొల్లూరు : రైతు భరోసా, పీఎం కిసాన్ పొందే రైతులు ఈ నెల 30 లోపు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయశాఖా ధికారి ఆర్. వెంకటేశ్వరరావు బుధవారం ఓ ప్రకట నలో తెలిపారు. ఈ విడత కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పీఎం కిసాన్‌కు ఈకేవైసీ చేయించుకోవడం తప్ప నిసరి చేసిందని తెలిపారు. ఆర్బీకే, సీఎస్ఎస్ సెం టర్లలో ఈకేవైసీ చేయించుకోవాలన్నారు.

వలంటీర్లు సైనికుల్లా సేవలందించాలి

ఎమ్మెల్యే కోన రఘుపతి



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

బాపట్ల అర్బన్: గ్రామ వలంటీర్లు సైనికుల్లా ప్రజలకు సేవలందించాలని ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా అప్పికట్ల గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం కల్యాణ మండపం లో అప్పికట్ల, పుండ్ల, భర్తిపుడి, ఈతేరు, సచివాల యాల వలంటీర్లను బుధవారం ఘనంగా సత్కరిం చారు. ఎమ్మెల్యే కోన రఘుపతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా వ్యవహరిస్తూ వలంటీర్లు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తు న్నారని కొనియాడారు. ప్రజల్లో ఎంతో అభిమానం సంపాదించుకున్న వలంటీర్లను ప్రతిపక్ష నేతలు పలు రకాల విమర్శలతో అవహేళన చేయడం తగదని హితవు పలికారు. జగనన్న ఇచ్చిన భరో సాతో, సేవా భావంతో విధులు నిర్వహించడం అభి నందనీయమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగ న్‌మోహన్‌రెడ్డి వలంటీర్లను సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర పురస్కారాలతో మూడేళ్లుగా సత్కరిస్తు న్నట్లు గుర్తుచేశారు. రెట్టించిన ఉత్సాహంతో విధు లు నిర్వర్తిస్తూ.. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని కోన రఘుపతి కోరారు. ఈ సమావేశం లో పురస్కారాలకు ఎంపికైన వలంటీర్లను సత్కరిం చి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎం పీపీ చిన్నపోతుల హరిబాబు, మండల పార్టీ అధ్య క్షుడు కోకి రాఘవరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గవిని కృష్ణమూర్తి, వడ్డీ డేవిడ్, పేస్ సొసైటీ అధ్యక్షురాలు కుంటా రమాదేవి, కుంటా రామా రావు, ఈవోపీఆర్డీ పులి శరత్ బాబు, ఎంపీడీవో ఎ.రాధాకృష్ణ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లు వారధులు

బాపట్ల: ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో లబ్ధిదా రులకు అందించేందుకు వలంటీర్లు వారధులుగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొ న్నారు. వలంటీర్ల సన్మాన కార్యక్రమం బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగింది. కోవిడ్ సమయంలో వలంటీర్ల సేవా కార్యక్రమాలు ప్రజల్లో చెరగని ముద్రవేసుకున్నాయని తెలిపారు. బాపట్ల ప్రాంతంలోని 100 ఎకరాల్లో మరో తాగునీటి చెరువు నిర్మాణానికి భూసేకరణ చేపట్టబోతున్నామని చెప్పారు. బాపట్లలో రోడ్ల విస్తరణ పనులు జరుగు తున్నాయని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ పి.భా నుప్రతాప్, మాజీ కౌన్సిలర్ కాగిత సుధీర్‌బాబు(యజ్ఞయ్య), చింతల రాజశేఖర్, ఇనగలూరి మాల్యా ద్రి, నాగూర్, ఇనపగోళ్ళ రంగారావు, జోగి రాజా తదితరులు పాల్గొన్నారు.



వలంటీర్లను సన్మానిస్తున్న దృశ్యం

బీసీల అభ్యున్నతి రాజ్యాధికారంతోనే సాధ్యం



మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి రవికుమార్, సభ్యులు

ఐలవరం(భట్టిప్రోలు): బీసీల అభ్యున్నతి రాజ్యాధికారంతోనే సాధ్యమవుతుందని బీసీ సం క్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ పేర్కొన్నారు. సంఘం వేమూరు నియోజకవర్గ సమీక్షా సమావేశం బుధవారం ఐల వరంలో జరిగింది. రవికుమార్ మాట్లాడుతూ బీసీ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఈ నెల 27న బాపట్లలో సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు జువ్వా శివరామ ప్రసాద్ అధ్యక్షతన బీసీ రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థాయి సంఘ కమిటీలను ఇప్పటికే ప్రకటిం చామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వరరావు, నియోజకవర్గ అధ్య క్షుడు మురాల వాసుదేవ గౌడ్, జిల్లా న్యాయ సల హాదారు అంగలకుదురు నటరాజన్, కార్యదర్శి ఈడే శ్రీనివాసరావు, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు ఆవుల మహేష్, యువజన అధ్యక్షుడు ఎస్ఎస్‌పీ రాజు, నాయకులు కూరపాటి రఘురామయ్య, వై.సాంబయ్య, జె.లీలాకృష్ణ, జె.రమేష్ పాల్గొ న్నారు.

ఉత్సాహంగా వైఎస్సార్ స్మారక క్రికెట్ టోర్నీ



బ్యాటింగ్ చేస్తున్న ఓ క్రీడాకారుడు

కొల్లూరు: వైఎస్సార్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ కొల్లూరులో ఉత్సాహంగా జరుగుతోంది. నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తున్న ఈ హార్డ్ టెన్నీస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో 96 జట్లు పోటీపడుతుం డగా, ప్రతి జట్టు గెలుపు కోసం హోరాహోరీగా పోరాడుతోంది. క్రికెట్ పోటీలను తిలకించేందుకు పరిసర ప్రాంతాల నుంచి క్రికెట్ అభిమానులు తరలి వస్తున్నారు. బుధవారం ఐదు మ్యాచ్‌లు నిర్వహించగా అందులో వేమూరు సీసీ జట్టుపై క్రాప జట్టు 3 పరుగుల తేడాతో గెలుపొందింది. మరో మ్యాచ్‌లో చిన పులివర్రు జట్టు వేమూరు ఎంసీఎస్ యూత్ జట్టుపై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. పల్లెకోన, పోతార్లంక జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో పోతార్లంక జట్టు ప్రత్యర్థి జట్టుపై 8 వికెట్లతో పైచేయి సాధించింది. ఆలపా టినగర్, ఈపూరు సీసీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో ఈపూరు జట్టు 8 వికెట్ల తేడాతో, కారుమూరి వారిపాలెం, చింతమోటు జట్ల మధ్య జరిగిన పోటీలో చింతమోటు టీం 7 వికెట్ల తేడాతో గెలు పొందాయి. జిల్లా వైఎస్సార్ సీపీ యువజన విభాగం అధ్యక్షుడు మేరుగ చందన్‌నాగ్ ఆధ్వర్యం లో జరుగుతున్న పోటీల నిర్వహణను జి.రమేష్, పి. నవీన్‌రెడ్డి, సాయి, రవికిరణ్, జాషువ, సునీల్, గంగాధర్, రవితేజ మనోజ్‌లు పర్యవేక్షిస్తున్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నగదు అందిస్తున్న ప్రసాదం వాసుదేవ, టైటాన్స్ బ్యాచ్ సభ్యులు

నిజాంపట్నం: బావాజీపాలెంలో ఇటీవల అగ్నిప్ర మాదం సంభవించి, సర్వం కోల్పోయి కట్టుబట్ట లతో బయటపడ్డ రావూరి అర్జున్నిసా కుటుంబా నికి నిజాంపట్నం టైటాన్స్ బ్యాచ్ బుధవారం రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందించింది. టైటాన్స్ బ్యాచ్ ప్రతినిధి, మాజీ ఎంపీపీ ప్రసాదం వాసుదేవ మాట్లాడుతూ నిజాంపట్నం జెడ్పీ హైస్కూల్లో 1989లో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు టైటాన్స్ బ్యాచ్ ఏర్పాటు చేసి, సేవలం దిస్తున్నట్లు తెలిపారు. గ్రామ పెద్దలు షేక్ ఇస్మా యిల్, బాబు సమక్షంలో నగదును బాధిత కుటుం బానికి అందించారు. ఈ కార్యక్రమంలో టైటాన్స్ బ్యాచ్ సభ్యులు నర్రా నాగేశ్వరరావు, మల్లికార్జున, అబ్దుల్ సలీమ్, అబ్దుల్ నజీర్, నాయుడు మునీశ్వర రావు, సులేమాన్ తదితరులున్నారు.

'రెడ్ క్రాస్' బ్రాంచ్ ఏర్పాటుకు సహకరించాలని వినతి



తహసీల్దారు కవితకు సత్కారం

పిట్టలవానిపాలెం: మండలంలో ఇండియన్ రెడ్ క్రాస్ బ్రాంచ్ ఏర్పాటు చేయాలని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బీఎస్ నారాయణభట్టు మండల తహసీల్దారు డి.కవితను కోరారు. బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఆమెను కలిసి, మాట్లాడారు. మండలం నుంచి రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యులను చేర్పించేందుకు సహకరిం చాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన తహసీల్దారు ఇండియన్ రెడ్ క్రాస్ సేవలు అభినం దనీయమని కొనియాడారు. సభ్యత్వ నమోదుకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆమెను శాలువా కప్పి ఘనంగా సత్క రించారు. ఈ కార్యక్రమంలో పోలీసురావు, గోపీకృ ష్ణ తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు..

కర్లపాలెం: రెడ్‌క్రాస్ స్వచ్ఛంద సంస్థ సేవలు అమోఘమని తహసీల్దారు జి.కేశవనారాయణరావు పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో బుధ వారం రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సేవా భావం కలిగిన వారందరూ రెడ్ క్రాస్‌లో సభ్యత్వం తీసుకుని సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ బీఎస్ నారాయణ భట్టు, కర్ల పాలెం మండల చైర్మన్ ఇనకొల్లు పోలీస్‌రావు, వీఆర్వో చంద్రశేఖర్, సభ్యులు ఆంజనేయులు, గోపీకృష్ణ తదితరులు ఉన్నారు.

మద్దతు ధరకు పసుపు కొనుగోలు చేయాలి



పెదలంక(భట్టిప్రోలు): అకాల వర్షాలకు తడిచి, రంగు మారిన పసుపును ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రేపల్లె మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకట సుబ్బయ్య కోరారు. ఏపీ రైతు సంఘం పిలుపు మేరకు పెదలంక గ్రామ సచివాలయ కార్యదర్శి పుష్పలతకు బుధవారం సీపీఐ నాయకులు రైతులతో కలసి వినతి పత్రం అందజేశారు. ముమ్మనేని మాట్లాడుతూ పసుపు వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాకు కనీసం రూ.10 వేలు మద్దతు ధర ప్రకటించి అప్పుల ఊబిలో కూరుకుపోయిన పసుపు రైతును ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాం జనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు గొట్టుముక్కల బాలాజీ, రైతులు గుళ్లపల్లి వెంకట లక్ష్మి నారాయణ ప్రసాద్, జి.పూర్ణచంద్రరావు, జె.శ్రీనివాసరావు, జి. రాజగోపాలరావు, పి. శ్రీనివాసరావు, ఎం. గణయ్య తదితరులు పాల్గొన్నారు.

మురుగు సమస్యపై స్పందించిన ఎంపీ

రేపల్లె: చెరుకుపల్లి సంత బజారులోని రహదా రిపై మురుగునీరు నిలవటంతో వాహన దారులు, పాదచారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మేరకు.. మండల ప్రజాప్రతినిధులు, స్థానికులు బుధ వారం పట్టణంలోని ఎంపీ మోపిదేవి వెంకటర మణారావుకు ఆయన స్వగృహంలో పరిస్థితిని విన్నవించారు. సమస్యను పరిష్కరించాలని పలుమార్లు అధికారులను కోరినా స్పందించ టంలేదని తెలిపారు. దీంతో స్పందించిన మోపిదేవి ఎంపీడీవోతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యను సత్వరమే పరిష్కరించాలని ఆదేశిం చారు. సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.

కలెక్టరేట్‌లో వసతుల కల్పనకు ప్రాధాన్యం

జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా



బాపట్ల: జిల్లా కలెక్టరేట్‌లో ఉద్యోగులకు మెరు గైన వసతులు కల్పించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని ఇంజనీరింగ్ శాఖను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కూలింగ్ వాటర్ ఫిల్టర్‌ను బుధ వారం ఆయన ప్రారంభించారు. కలెక్టరేట్‌లోని అన్ని విభాగాల మౌలిక సదుపాయాలను ఆయన పరిశీలించారు. ఉద్యోగుల సమస్య లను అడిగి తెలుసుకున్నారు.

సక్రమంగా రేషన్ పంపిణీ చేయాలి

పిట్టలవానిపాలెం: రేషన్‌కార్డు దారులకు సరుకుల పంపిణీలో అవకతవకలకు పాల్ప డితే చట్టపరమైన చర్యలు తప్పవని తహసీ ల్దారు డి.కవిత హెచ్చరించారు. తహసీల్దారు కార్యాలయంలో బుధవారం రేషన్ డీలర్లతో ఆమె సమావేశం నిర్వహించారు. ప్రతి నెలా సరుకుల పంపిణీ నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. సరుకుల వివ రాలు సక్రమంగా ఉండాలని స్పష్టం చేశారు. సమావేశానికి హాజరు కాని వారిపై చర్యలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ విక్టర్, డీలర్లు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంప్ సందర్శన

రేపల్లె: పట్టణంలోని 23వ వార్డు లాల్‌బహ దూర్ స్కూలులో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న బాలల సమ్మర్ క్యాంప్‌ను బుధవారం యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎంవీ సుబ్రహ్మణ్యం సందర్శించారు. క్యాంప్‌కు హాజరైన బాల బాలికలకు పలు సూచనలు చేశారు. జేవీవీ నాయకులు కె.సాయిప్రసాద్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ మణిలాల్, యూటీఎఫ్ నాయకులు కె.రాజ భూషణం, రవీంద్ర, సుబ్బారావు గంగరాజు, ఐద్వా నాయకులు అనురాధ, ఎస్ఎఫ్ఐ నాయ కులు వై.నవీన్ తదితరులు ఉన్నారు.

ఆటో, కారు ఢీ.. పలువురికి తీవ్ర గాయాలు



పిట్టలవానిపాలెం: చందోలు రహదారిలో కారు, ఆటో ఢీకొన్న ప్రమాదంలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. బుధవారం పిట్ట లవానిపాలెం వైపు వేగంగా వెళ్తున్న కారు చందోలు వైపు నుం చి వస్తున్న ఆటోను ఢీ కొట్టింది. ఈ ఘట నలో ఆటో నుజ్జు నుజ్జయ్యింది. ఆటోలోని ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు.చం దోలు గ్రామస్తులు ప్రమాదాన్ని గమనించి క్షత గాత్రులను 108 అంబులెన్స్ ద్వారా వైద్యశాలకు తరలించారు. క్షతగాత్రుల వివ రాలు తెలియరాలేదు.

అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు

'గడప గడపకు' మంత్రి మేరుగ నాగార్జున



మహిళకు కరపత్రం అందజేస్తున్న మంత్రి మేరుగ

పాంచాళ వరం(వేమూరు): అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్లు లాంటివని రాష్ట్ర సాం ఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున పేర్కొ న్నారు. అమర్తలూరు మండలంలోని పాంచాళవరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమం బుధ వారం మంత్రి నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరును తెలు సుకున్నారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసు కున్నారు. కొన్ని సమస్యలఅధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కారం చూపించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో పేదలు ఆర్థిక స్వావలంబన దశగా ఎదగాలన్న ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతం గా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. పేదల ఆర్థికా భివృద్ధి చెందడం ప్రతిపక్ష నేత చంద్రబాబుకు ఇష్టం లేదన్నారు. ఎంపీపీ రాపర్ల నరేంద్ర, అమిరి రత్నా కర్, లాం బోస్, యలవర్తి సురేష్, ఈమని రాం బాబు, ఎం.నాగరాజు, తురిమిళ్ల వెంకట్, తురిమిళ్ల సాంబయ్య, శ్యాంప్రసాద్, తురిమిళ్ల నారాయణ, రవీంద్ర, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం..

చుండూరు మండలంలోని చిన్నపరిమి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురు వారం ఉదయం 7 గంటలకు మంత్రి నాగార్జున నిర్వహించడం జరుగుతుందని మండల పార్టీ అధ్య క్షుడు గాదె శివరామకృష్ణారెడ్డి తెలిపారు.

వర్షంతో కూడిన ఈదురు గాలుల బీభత్సం



పెనుమర్రులో ఈదురు గాలులకు పడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్



దగ్ధమైన వరి కుప్ప

పెనుమర్రు(వేమూరు)/భట్టిప్రోలు/: ఈదురు గాలులతో కూడిన వర్షం కారణంగా చెట్లు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పడి పోవడంతో విద్యుత్ సరఫరా నిలి చిపోయింది. వేమూరు మండలంలోని పెనుమర్రు, కోడిపర్రు, అబ్బనగూడవల్లి, తాడిగిరిపాడు, చావలి, పెరవలి, పెరవలిపాలెం గ్రామాల్లో వర్షం కురిసింది. పెనుమర్రు గ్రామంలో సింగిల్ ట్రాన్స్‌ఫార్మర్ పడిపోవడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. రాక పోకలు కూడా నిలిచిపోయాయి. అబ్బనగూడ వల్లిలో ఆర్ అండ్ బీ రోడ్డుపై చెట్టు నేలకూలడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. విద్యుత్‌శాఖ అధికా రులు వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా యథావిధిగా కలి ్పంచినట్లు సబ్ ఇంజినీరు రాఘవేంద్రరావు తెలిపారు.

భట్టిప్రోలులో గాలివాన

భట్టిప్రోలులో బుధవారం మధ్యాహ్నం గాలులతో కూడిన ఉరుములు, మెరుపులు సంభవించాయి. మధ్యాహ్నం 2:30 నుంచి 3:15 గంటల వరకు వర్షం కురిసింది. కృష్ణా నదీ పరివాహక లంక గ్రామాల్లోని కల్లాల్లో ఆరబోసిన పసుపు, మొక్క జొన్న వర్షానికి తడిచిపోయింది. ఉరుములు, మెరు పులతో కూడిన గాలివానకు చెట్లు నేలకూలాయి.

పిడుగుపాటుకు వరికుప్ప దగ్ధం

అద్దేపల్లి గ్రామ శివారు బాడవ పొలాల్లో బుధ వారం మధ్యాహ్నం పిడుగుపాటుకు వరి ఓదె దగ్ధ మైంది. గ్రామానికి చెందిన కౌలు రైతు కనపర్తి సురేష్‌కు చెందిన రెండున్నర ఎకరాల వరి కుప్ప కాలిపోయింది. రూ. 1.50లక్షల నష్టం వాటిల్లినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.

ఉపాధి కూలీల ఆన్‌లైన్ హాజరును రద్దు చేయాలి..

కొల్లూరు : ఉపాధి హామీ పనిలో కేంద్ర ప్రభుత్వం అవ లంబిస్తున్న కూలీల ఫొటోలు తీసే విధానాన్ని రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం చిలుమూరు, అనంత వరం తదితర గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉపాధి హామీ పథకం కూలీలను కలసి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకంలో పాల్గొనే కూలీల ఫొటోలు తీసే విధానాన్ని ప్రవేశపెట్టడం కారణంగా సాంకేతిక సమస్యలు తలెత్తి, కూలీలు గంటలకు గంటలు పని ప్రాంతంలోనే నిరీక్షించాల్సి వస్తోందని తెలిపారు. కూలీలు ఫొటోలు అప్‌లోడ్ చేసే వరకు పని ప్రాంతంలోనే ఉండాల్సి రావడంతో ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. ప్రతి కూలీకి రూ. 600ల కనీస వేతనం కల్పిస్తూ ఏడా దికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, లేని పక్షంలో ఉపాధి హామీ కూలీలతో కలసి ఆందోళనలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. టి.కృష్ణ మోహన్, బి.అగస్టీన్, బి.సుబ్బారావు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: వేసవి దృష్ట్యా పని ప్రదేశాల్లో ఉపాధి హామీ కూలీల కోసం టెంట్లు వేయించి, పలుగు, పార, మజ్జిగ, సమ్మర్ అలవెన్స్‌లు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి.కృష్ణమోహన్ కోరారు. భట్టిప్రోలు పం చాయతీ పరిధిలోని అద్దేపల్లిలో ఉపాధి పనులు చేస్తున్న కార్మికులను బుధవారం ఆయన పలక రించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆన్‌లైన్ హాజరు పద్ధతి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం మండల కార్యదర్శి జి. సుధా కర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి. మనోజ్‌కు మార్ పాల్గొన్నారు.

ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

బాపట్ల: బాపట్లలోని దగ్గుమల్లివారిపాలెం ఆది ఆంధ్ర కో–ఆపరేటివ్ సొసైటీపై పలు ఆరోప ణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీధర్‌కు సొసైటీ అధ్య క్షుడు గుండాల విజయ్‌డేవిడ్‌రాజు వినతి పత్రం అందించారు. కలెక్టరేట్‌లో జేసీ శ్రీధర్‌ను బుధ వారం కలిసి సొసైటీలో కొంతమంది నకిలీ సభ్య త్వాలు తీసుకుని, మిగిలిన వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. గతంలో సొసైటీలో రూ.3కోట్ల అవకతవకలు జరిగితే వాటిపై గుంటూరు జిల్లాలో అప్పటి కలెక్టర్ రామాంజనేయులు చర్యలు తీసుకోవాలని ఆదే శాలు ఇచ్చినప్పటికీ.. చర్యలు లేవని విజయ్‌డేవి డ్‌రాజు జేసీకి వివరించారు. వీటిపై పరిశీలి స్తామని జేసీ శ్రీధర్ సమాధానం ఇచ్చారు. సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు జ్ఞాన సముపార్జన కేంద్రాలు



కొల్లూరు గ్రంథాలయంలో విద్యార్థులతో ఝాన్సీ లక్ష్మి

కొల్లూరు/వేమూరు: విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు ప్రధాన కేంద్రాలుగా నిలుస్తున్నాయని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.ఝాన్సీ లక్ష్మి అన్నారు. బుధవారం కొల్లూరు, వేమూరు శాఖ గ్రంథాలయాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలను ఆమె పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను శిక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు. చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను అమె అభినందించారు. కార్యదర్శి కందుల ఝాన్సీలక్ష్మి వేమూరు గ్రామంలోని గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. ప్రభుత్వం గ్రంథాల యాలకు అనేక పుస్తకాలు అందజేస్తోందన్నారు. గ్రంథాలయా ధికారి శ్రీనివాసరరావు పాల్గొన్నారు.

నేడు మహిళా మార్టు ప్రారంభం

రేపల్లె రూరల్: పట్టణం లోని ఓపెన్ థియేటర్ హాలులో నూతనంగా ఏర్పాటు చేసిన చేనేత మహిళా మార్టును గురువారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభిస్తున్నట్లు డీఆ ర్‌డీఏ ఏపీఎం త్యాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్ట్ ప్రారంభోత్సవానికి రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటర మణారావు, కలెక్టర్ రంజిత్ బాషా ప్రారం భించనున్నట్లు పేర్కొ న్నారు. పట్టణ ప్రజలు పాల్గొనాలని కోరారు.